క్లుప్తంగా

12న వాలీబాల్, కబడ్డీ పోటీలు

మైదుకూరు : సంక్రాంతి సందర్భంగా మైదుకూరులో ఈ నెల 12 నుంచి వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాలీబాల్ విన్నర్స్‌కు రూ.10 వేలు, 5 వేలు, కబడ్డీ విన్నర్స్‌కు రూ.10 వేలు, రూ.5 వేలు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. మైదుకూరులోని జెడ్పీ హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించే ఈ పోటీల్లో పాల్గొనే జట్లు ఈ నెల 10వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు నిర్వాహకులు గవ్వల సందీప్ సెల్ నంబర్ 6303071471, చందు సెల్ నంబర్ 6302095792లకు సంప్రదించాలని కోరారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రొద్దుటూరు మండలం హౌసింగ్ బోర్డులోని ఎంఈఓ కార్యాలయంలో గురువారం ఏపీటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఎంఈఓ సావిత్రమ్మ, ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, కుళ్లాయిరెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, సయ్యద్ బాషా, జిల్లా కౌన్సిలర్లు అమీన్, నాగిరెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు పంపిణీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్‌లు

దువ్వూరు : మండలంలోని నీలాపురం సచివాలయంలో కొత్తగా మంజూరైన 9 పింఛన్లను సర్పంచ్‌లు మంచాల రాజగోపాల్‌రెడ్డి, పల్లె రామయ్య గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అట్లూరులో



పింఛన్లను అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

అట్లూరు : మండల పరిధిలోని ముత్తుకూరు సచివాలయంలో గురువారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.2 వేల నుంచి దశల వారీగా రూ.2750కి పింఛన్‌ను పెంచారన్నారు.

గోపవరంలో నేడు..

గోపవరం : మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ చేతులమీదుగా వైఎస్సార్ పింఛన్ పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ హరినారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇద్దరు మహిళలకు రక్తదానం



రక్తం ఇస్తున్న మాహిర్

పోరుమామిళ్ల : పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరియరోజమ్మ, నారాయణమ్మలకు బుధవారం అర్ధరాత్రి అత్యవసరంగా రక్తం అవసరమైంది. వారి బంధువులు రైట్‌హ్యాండ్ ఆర్గనైజేషన్ నిర్వాహకుడు నాయబ్‌రసూల్‌ను సంప్రదించారు. స్పందించిన రసూల్ వారి గ్రూపు రక్తం కలిగిన మున్వర్, మాహిర్‌లతో రక్తం ఇప్పించి ఆదుకున్నారు. అర్ధరాత్రి అడిగిన వెంటనే 5 వసారి రక్తం ఇచ్చిన వారిరువురిని రసూల్ అభినందించగా, వారి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛందసంస్థ సభ్యులు అఖిల్, ప్రసాద్, చైతన్య, పోలయ్య, మున్నా, నరసింహ, సుధాకర్‌లు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న దళిత నాయకులు

పోరుమామిళ్ల : ఈనెల 14న పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 'మాదిగ జాతి హక్కుల సాధనకై కలసిరండి' సభకు సంబంధించిన కరపత్రాలను గురువారం బాబు జగజ్జీవన్‌రామ్ ఆశయ సాధన సమితి అధ్యక్షుడు జాకోబ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్యలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దళితవేదిక రాష్ట్ర వెల్ఫేర్ కార్యదర్శి యోహాన్, ఆశయ సాధన సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంతో అందరికీ న్యాయం

- ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి
- శివపురం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరికీ సమాన న్యాయం చేస్తున్నారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మండలంలోని శివపురం సచివాలయం పరిధిలో రెండో రోజు ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గురువారం శివపురం పంచాయతీలోని అట్లూరు కొత్తపల్లె, శివపురం, నెల్లూరు కొట్టాలు, శివపురం ఎస్సీ కాలనీలు, భీమలింగాయపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి.. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల కార్యక్రమాల ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. బుక్‌లెట్లు పంపిణీ చేసి ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి విచారణ చేస్తే 99 శాతం మందికి పథకాల ద్వారా లబ్ధి చేకూరినట్లు చెబుతున్నారని అన్నారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ వచ్చాక పింఛన్, రేషన్ కార్డు, పక్కా ఇల్లు కావాలంటే గ్రామంలోనే దరఖాస్తు ఇస్తే ఇంటి వద్దకే తెచ్చిస్తున్నారని వివరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నా, ప్రతిపక్షాలు విమర్శలు చేస్తుండటం శోచనీయమన్నారు. శివపురం పంచాయతీలో 80 మందికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయగా, మున్సిపాలిటీ, మండలంలో 4,500 మందికి ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. ఐదేళ్లలో చంద్రబాబు ఒక్క ఇంటి స్థలమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో ధైర్యంగా ప్రజల వద్దకు వెళుతున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అట్లూరు ప్రసన్న లక్ష్మి, ఎంపీపీ థామస్, వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మూలె సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, ఎంపీటీసీలు శీర్ల గంగమ్మ, ఇర్షాద్, సర్పంచ్‌లు కొండా భాస్కర్‌రెడ్డి, అన్నలూరు శ్రీను, బండి నాగేంద్రబాబు, గౌస్‌లాజం, ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, ఖాదర్, మార్కెట్ రవి, ఇడగొట్టు శేషు, వీరభద్రుడు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ కుళ్లాయమ్మ, ఏఓ లక్ష్మీప్రసన్న, ఏఈలు మధుసూదన్ బాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు కృష్ణంపల్లెలో..

దువ్వూరు : మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు, సోమవారం ఉదయం 7.30 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. రెండు రోజులపాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాల్లో మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొంటారని, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



26వ వార్డులో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

బద్వేలు అర్బన్ : ప్రతి పేదవాడు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పింఛన్ పంపిణీ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక 26వ వార్డులోని భావనారాయణనగర్ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అవ్వాతాతలకు, దివ్యాంగులకు, వితంతువులకు పింఛన్‌ను రూ.2500 నుంచి రూ.2750లకు పెంచి మాట తప్పని ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పింఛన్ల పంపిణీ ఎలా జరుగుతుండేది, ప్రస్తుత జగనన్న ప్రభుత్వంలో ఎలా జరుగుతుందో తేడాను గమనించాలని కోరారు. అనంతరం కొత్తగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు పింఛన్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మి దేవి, వైఎస్సార్‌సీపీ పశ్చిమ కన్వీనర్ యద్దారెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు పుత్తాశ్రీరాములు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శివానగర్ సచివాలయం పరిధిలోని 12వ వార్డులో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ వార్డు ఇన్‌చార్జి తోటనాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ ఎస్.వెంకటకృష్ణ, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

– రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శంకర్

కడప ఎడ్యుకేషన్: రాయలసీమ విద్యార్థి యువజన సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శంకర్ కోరారు. కడపలోని రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 30,31 తేదీల్లో రెండు రోజులపాటు జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గత కార్యక్రమాలను సమీక్షించడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. నగర అధ్యక్ష కార్యదర్శులు శివ, సోయల్, నగర సహాయ కార్యదర్శి నాయన్, నగర ఉపాధ్యక్షుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

7న రాజకీయ శిక్షణ తరగతులు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: కడప నగరంలో ఈ నెల 7న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్ వెల్లడించారు. గురువారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల పేదరికం , నిరుద్యోగం వంటివి రోజు రోజుకు పెరిగిపోతున్నాయని తెలిపారు. నగరంలో నివసిస్తున్న ప్రజానీకం మీద చెత్త పన్ను, నీటి మీటర్లు, విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో కొత్త కొత్త భారాలు మోపే దిశగా పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. సీపీఎం నాయకులు చంద్రా రెడ్డి, ఫరూక్ హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడం తగదు



మాట్లాడుతున్న బి.రామయ్య

ప్రొద్దుటూరు : ప్రభుత్వం జీఓ 1 తీసుకొచ్చి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడం తగదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య తెలిపారు. గురువారం మండలంలోని పెన్నానగర్‌లో ఉన్న సీపీఐ కార్యాలయంలో రాజకీయ పార్టీల, ఉద్యోగ, కార్మిక, మహిళా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరులు నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, జమా అతె ఇస్లామి హింద్ నాయకుడు అజ్మతుల్లా, రచయిత జింకా సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకుడు సీఎం సురేష్‌నాయుడు, సీపీఐ పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు జింకా గురుస్వామి, గోపాలం రామకృష్ణ, సీపీఐ జిల్లా నాయకుడు శివారెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణాధ్యక్షుడు యోసేబు, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకుడు మచ్చా శ్రీను, ఏఐటీయూసీ నాయకుడు రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక నగర సంఘం కార్యాలయంలో గురువారం నగర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాదాసు మురళి ఆవిష్కరించారు. నూతన సంవత్సరం అందరికి శుభాలు తేవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నగర సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పంజగల పెద్ద చెంద్రాయుడు, నాయకులు రామకృష్ణ, వెంకటసుబ్బయ్య, సూర్యనారాయణ, వేమన సుబ్బరాయుడు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు రామకృష్ణమఠం స్కాలర్‌షిప్

కడప కల్చరల్ : స్వామి వివేకానందుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కడప రామకృష్ణమఠం ద్వారా ప్రతిభగల విద్యార్థులకు ఈనెల 12న ఆర్థికసాయం చేయనున్నట్లు మఠం కడప కార్యదర్శి స్వామి భీతిహరానంద తెలిపారు. ప్రవాస భారతీయ స్వచ్ఛంద సంస్థ (చిల్డ్రన్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్-సీహెచ్ఈఓ) వారి ఆర్థిక సాయంతో ప్రతి ఏడాది పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ప్రతిభగల పేద విద్యార్థులకు ఈ సహకారం అందిస్తున్నామన్నారు. వారు కోరుకున్న విభాగంలో వారు నైపుణ్యాన్ని పెంచుకునేందుకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వారి ప్రతిభ ఆధారంగా ఆర్థిక సహకారం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ప్రతిభ గల పేద విద్యార్థులను గుర్తించేందుకు ఈనెల 8న రిమ్స్ సమీపాన గల రామకృష్ణ మిషన్‌లో విద్యార్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతిభ గల పేద విద్యార్థులు తమ వ్యక్తిగత గుర్తింపు పత్రాలు, ప్రతిభను నిరూపించడానికి అవసరమైన పత్రాలతో ఉదయం 9.00 గంటలకు రామకృష్ణ మిషన్ ప్రాంగణానికి రావాలని ఆయన వివరించారు.

గృహ సారథులు పార్టీ విజయానికి కృషి చేయాలి

ప్రొద్దుటూరు : సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సమన్వయంతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ విజయానికి కృషి చేయాలని కల్లూరు సర్పంచ్ వల్లూరు శివలక్ష్మి నాగేంద్రరెడ్డి తెలిపారు. గురువారం కల్లూరు గ్రామంలోని సచివాలయం ఆవరణలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సర్పంచ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరు నాగేంద్రారెడ్డి మాట్లాడుతూ కల్లూరు సచివాలయ పరిధిలో 18 క్లస్టర్లు ఉన్నాయని, వీటికి సంబంధించి 36 మంది గృహ సారథులను నియమించినట్లు తెలిపారు. 2024లో వైఎస్సార్‌సీపీ విజయం కోసం శ్రమించాలని కోరారు.

సిమెంటు రోడ్డు నిర్మాణం ప్రారంభం

చాపాడు : మండలంలోని మడూరు పంచాయతీ చెంచుపల్లె గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి గురువారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించి, పనులు ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ పర్యవేక్షణలో వైఎస్సార్‌సీపీ యూత్ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరు వినయ్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ప్రజల ఫిర్యాదు మేరకూ గ్రామ సచివాలయ నిధుల ద్వారా రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మించనున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే సౌకర్యవంతంగా ఉంటుందని స్థానికులు తెలిపారు.

10న వాలీబాల్ పోటీలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని సీఎస్ఐ చర్చి మైదానంలో ఈనెల 10వ తేదీన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజన వ్యవహారాల మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్రం, స్నేహిత అమృతహస్తం సేవా సమితిల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. ఈ పోటీలకు 15 ఏళ్ల నుంచి 29 ఏళ్లలోపు యువకులు అర్హులన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ విజేతలకు రూ.3వేలు, రూ.2వేల నగదు బహుమతులు ఉంటాయన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 9వ తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9966509364 అనే ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

సీఆర్‌పీలను అవమానించడం తగదు



ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రమిస్తున్న సీఆర్‌పీలు

కడప ఎడ్యుకేషన్: ప్రొద్దుటూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో తప్పిపోయిన ట్యాబుల వ్యవహారంపై పోలీసులతో పూర్తిస్థాయి విచారణ జరిపి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఆర్‌పీల హక్కులసాధన సమితి రాష్ట్ర కన్వీనర్ ఆదిమూలం శంకర్ డిమాండ్ చేశారు. ఈ విషయానికి ఎలాంటి సంబంధం లేని సీఆర్‌పీలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించడం ఎంతవరకు సబబన్నారు. పోయిన ట్యాబ్‌లు దొరికినా సరే సీఆర్‌పీలను విచారించాలని ఎంఈఓ మాట్లాడటం చాలా అన్యాయం అన్నారు. ఈ విషయమై గురువారం కడపలో సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డిని తమ కార్యాలయంలో కలిసి సీఆర్‌పీలు వినతిపత్రమిచ్చారు. ప్రొద్దుటూరు మండల సీఆర్‌పీలు భాస్కర్, సరస్వతి, గాయత్రి, హెలినా, బషీరున్నీసా, కదిరునిషా,సువార్తమ్మ, రమాదేవి, నాగేంద్ర, వరప్రసాద్, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ మిత్రల సమస్యలను పరిష్కరించాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: స్వచ్ఛ భారత్ మిషన్‌లో పని చేస్తున్న క్లాప్ మిత్రల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట స్వచ్ఛ భారత్ మిషన్‌లోని క్లాప్ మిత్రలకు పెండిగ్ వేతనాలను చెల్లించాలని కోరుతూ రెండవ రోజు నిరసన దీక్షలు చేపట్టారు.స్వచ్ఛ భారత్ కార్మికుల యూనియన్ నాయకులు సుబ్బయ్య, కేసీ బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్

జమ్మలమడుగు : ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం జియాలజికల్ ఆఫ్ సర్వే ట్రెన్సింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జియాలజిస్టు ప్రసాద్ ఎస్పీ డిగ్రీకాలేజీ విద్యార్థులకు గండికోట చరిత్ర, వైభవం, లోయ ఎలా ఎర్పడిందన్న విషయాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 మిలియన్ సంవత్సరాల క్రితం పెన్నాలోయ ఎర్పడిందని విద్యార్థులకు వివరించారు. గండికోట లోయ దేశంలోనే ప్రసిద్ధిగాంచిందన్నారు. ఇలాంటి లోయ అమెరికాలో తర్వాత గ్రాండ్ కెన్యాన్ తర్వాత గండికోట లోనే ఉన్నాయన్నారు. గండికోట లోయ చిత్రావతి నది వల్ల బహిర్గతమైందన్నారు. పెన్నానది లోయ 200 మీటర్ల వెడల్పుతో వ్యాపించిందన్నారు. ఇది సహజ సిద్ధమైన లోయగా అభివర్ణించారు. కాలేజీ కరస్పాడెంట్ నాగేశ్వర్‌రెడ్డి, సీనియర్ జియాలజిస్టు హరికుమార్ పాల్గొన్నారు.

సుపరిపాలన సీఎం జగన్‌తోనే సాధ్యం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు



కొర్రపాడులో సంక్షేమ బావుట బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

రాజుపాళెం : రాష్ట్రంలో సుపరిపాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని కొర్రపాడు గ్రామంలో గురువారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సచివాలయం వద్ద ఎస్సీ కాలనీలో ప్రజలతో మాట్లాడారు. తాగునీటి సమస్య ఉందని పలువురు మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి కోసం రూ.79 లక్షలు నిధులు మంజూరు చేశామని తెలిపారు. త్వరగా పనులు పూర్తి చేసి గ్రామానికి తాగునీటి అందిస్తామన్నారు. దళిత కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.ఓబుళమ్మ, మండల ఇన్‌చార్జి ఎంపీపీ ఎస్ఏ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు జీరెడ్డి అంజనీకుమారి, టీటీడీ బోర్డు మెంబర్ మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దాతృత్వం

రాజుపాళెం : రాజుపాళెం మండలంలోని కొర్రపాడు గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. కొన్ని నెలలుగా విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో కరెంట్ కట్ చేశారని ఐసీడీఎస్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ట్రాన్స్‌కో డీఈ శ్రీనివాసులరెడ్డిని అడుగగా 28 అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి రూ.2,10,000 బకాయిలు ఉండటంతో కనెక్షన్ కట్ చేసినట్లు తెలిపారు. ఆ డబ్బును తానే చెల్లిస్తానని, విద్యుత్ కట్ చేసిన 28 అంగన్‌వాడీ కేంద్రాలకు పది నిమిషాల్లో విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే రాచమల్లు ఆదేశించారు. ఐసీడీఎస్ సీడీపీఓ రాజేశ్వరి, సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి

బ్రహ్మంగారిమఠం : మండలంలోని మల్లేపల్లె గ్రామ సచివాలయం పరిధి గ్రామాల్లో రూ. 20 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి తెలిపారు. గురువారం బి.మఠంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో ఇంటింటికి తిరగడం జరిగిందన్నారు. స్థానిక ప్రజలు సంక్షేమ పథకాలు ప్రభుత్వం బాగా ఇస్తుందని తెలిపారని పేర్కొన్నారు. గ్రామాల్లో కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకు రావడంతో స్పందించిన ఆయన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడంతో నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఇందులో చెంచయ్యగారిపల్లెలో సీసీ రోడ్డుకు రూ.5 లక్షలు, లింగాలదిన్నెపల్లెలో సీసీ రోడ్డుకు రూ. 3.50 లక్షలు, ఎస్సీ కాలనీలో బ్రిడ్జి నిర్మాణానికి రూ 2.50 లక్షలు, ఎస్టీ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్డుకు రూ.1.50 లక్షలు, ఎద్దులాయపల్లెలో సీసీ రోడ్డుకు రూ.1.50 లక్షలు, మల్లేపల్లె, చెంచయ్యగారిపల్లె, ఎద్దులాయపల్లె, ఎస్టీ కాలనీ, ఎస్సీ కాలనీలో తాగునీటి కోసం మిగిలిన నిధులు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు త్వరలో పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు.

తైక్వాండో పోటీల్లో వెండి పతకం కైవసం



వెండి పతకం సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న సీబీఐటీ యాజమాన్యం

చాపాడు : బెంగళూరులోని రెయాన్ ఇంటర్నేషనల్ స్కూల్ మైదానంలో జరిగిన 3వ ఓపెన్ ఇంటర్నేషనల్ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో సీబీఐటీ విద్యార్థి శైలజ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంటు జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో ఏడు దేశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఏపీ నుంచి స్థానిక చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ) విద్యార్థి శైలజ ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం సాధించింది. తమ కాలేజీ విద్యార్థి సాధించిన విజయం పట్ల సీబీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఆ విద్యార్థినిని వారు గురువారం అభినందించారు.

ప్రారంభానికి సిద్ధమైన ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్



అర్బన్ స్టేషన్ ఆవరణలో ప్రారంభానికి సిద్ధమైన ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ భవనం

బద్వేలు అర్బన్ : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక అర్బన్ స్టేషన్ ఆవరణలోని పాత పోలీసు క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ భవనం ప్రారంభానికి సిద్ధమైంది. వివిధ రకాల కేసులతో పాటు ముఖ్యంగా ఫ్యామిలీ పరమైన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు గతంలో మైదుకూరు డీఎస్పీ కార్యాలయానికి వెళ్ళాల్సి వచ్చేది. అయితే బద్వేలు రెవెన్యూ డివిజన్ అయిన నేపథ్యంలో బద్వేలు కేంద్రంగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించిన నేపథ్యంలో మైదుకూరు డీఎస్పీ ఎస్.ఆర్.వంశీధర్‌గౌడ్, అర్బన్ సీఐ వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో ఓ పాత పోలీసు క్వార్టర్స్ భవనాన్ని ఆధునీకరించి ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ వారంలో మూడు రోజుల పాటు డీఎస్పీ అందుబాటులో ఉండనున్నట్లు తెలిసింది. త్వరలోనే ఈ నూతన భవనాన్ని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధల చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు తెలిసింది.

సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేయాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

గోపవరం : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పక్కాగా అమలు కావాలని ఎంపీడీఓ హరినారాయణ తెలిపారు. గురువారం ఆయన గోపవరం గ్రామ సచివాలయంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని, ఎక్కడా కూడా విధినిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండవద్దని తెలిపారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సమన్వయంతో ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారించాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గోపవరం మల్లికార్జునరెడ్డి, డిప్యూటీ తహసీల్దారు, పంచాయతీ కార్యదర్శి విజయకుమార్, వాటర్‌బోర్డు మెంబర్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

జోరుగా రథం మరమ్మతు పనులు



రథానికి మరమ్మత్తులు చేస్తున్న కార్మికులు

కడప కల్చరల్ : దేవునికడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ రథం మరమ్మతు పనులు జోరుగా సాగుతున్నాయి. దీంతో మూడు రోజులుగా తలెత్తిన స్వల్ప వివాదాలకు తెరపడినట్లయింది. మరో రెండు వారాల్లో దేవునికడప ఆలయ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న సందర్భంగా ప్రతిసారి లాగానే ఈ ఏడాదికూడా రథాన్ని ఊరేగింపుగా సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా రథంపై రక్షణ ఏర్పాటు చేసిన ఇనుప రేకులను తొలగించి రథాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైనచోట మరమ్మతులు చేస్తారు.దాన్ని పూర్తిగా నీటితో శుభ్రపరిచి చక్రాలను మరింత పదిలం చేసి రంగులు వేస్తారు.

రథంలోని కొన్ని భాగాలు చెదలు పట్టి పుచ్చిపోయాయని, కార్మికులు మొక్కుబడిగా మరమ్మతులు చేస్తున్నారని, గ్రామ వాసులుగా తాము ప్రశ్నిస్తే దురుసుగా సమాధానం చెప్పడమే కాకుండా పనుల్లో ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని స్థానిక యువత సోషల్‌మీడియాలో విపరీతంగా ట్రోలింగ్ చేయడంతో సమస్యపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సాక్షి గురువారం రథం మరమ్మతులను పరిశీలించింది. ఏఈ కళావతి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లగా ఆమె నిర్లక్ష్యం వహించే సమస్యే లేదని, రథానికి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపడతామని స్పష్టం చేశారు. ఎక్కువ మంది నిపుణులను పిలిపించి నిర్ణీత సమయంలో రథానికి మరమ్మత్తులు చేపడతామని, నీటితో శుభ్రం చేయడంతోపాటు రంగులు కూడా వేయిస్తామని, చక్రాలకు కూడా మరమ్మత్తులు చేయిస్తున్నామని ఏఈ సమాధాన మిచ్చారు.